భయంకరమైన
తుఫానులను
తట్టుకునేశక్తి
ఈ విమానానికుందా?

గంటి
రమాదేవి
కథ

# హంతకుడు

ఆ వారమే ఇండియాకొచ్చింది విమానం. మేక్స్ ఫేక్టర్ మేకప్‌తో మెరిసిపోతున్న సూపర్‌స్టార్‌లా వుంది.

హా ఈస్ దిస్ మ్యా బర్డ్...." డ్యూటీ పూర్తి చేసుకుని వస్తూన్న కమాండర్ పంకజ్ పటేల్‌ని అడిగాను.

"షి ఈజ్ బ్యూటిఫుల్... ఎక్కడికి?'

"ఫస్ట్ బొంబే. దెన్ ఢిల్లీ... నైట్ హాల్ట్ అక్కడే... ఆ... రూట్‌లో వెదర్ ఎలా వుంది? ఈ జూన్ జూలైలు ట్రికీ మంత్స్..."

"నథింగ్ టు వర్రీ..."

పంకజ్ వెళ్లిపోయాడు. నాతోపాటు విక్రమ్ వస్తున్నాడు. అందరూ "విక్కీ" అంటారు షార్ట్‌గా...

విక్రమ్ ముభావంగా వుంటాడు. సెంట్రల్ కేబినెట్‌లో రూలింగ్ పార్టీలోను చాలామంది తెలుసు. నాలాటి జూనియర్స్‌తో అసలే మాట్లాడడు.

అతని కుడి ప్రక్కన కాక్‌పిట్లో నా సీట్లో కూర్చున్నాను.

"బ్లడీ బర్డ్..."

నాకు ఆశ్చర్యమేసింది. పటేలు ఈ కొత్త విమానం చాలా బాగుందన్నాడే? విక్రమ్‌ని అడగాలని అనుకుని ఆ ఆలోచన మానుకున్నాను. సరియైన సమాధానం చెబుతాడనిగాని, సరిగా సమాధానం చెబుతాడని గాని నమ్మకంలేదు.

విమానంలో పాసింజర్లు ఎక్కుతున్నారు. ఒక చేతిలో బోర్డింగ్ కార్డ్స్. రెండో చేతిలో కాబిన్ బేగేజ్.

ఒక్కొక్కరే కూర్చుంటున్నారు.



సితార్ వాద్యం కేబిన్‌లో వినపడుతోంది.

నిముషాలలో నిండిపోయింది విమానం.

కలకత్తా నుండి బొంబాయి ఫ్లయిట్.

మధ్య భారతం మీద నుండి వింధ్య హిల్స్ దాటి అవతల అరేబియా సముద్రం తీరానికి ప్రయాణం.

కేబిన్ ఎనౌన్స్‌మెంట్స్ మొదలయ్యాయి.

"కృపయా ధ్యాన్ దీజియా... ఆప్

స్వాగత్ కర్తేహై. బొంబాయి తేకే దూరీ ఏక్ ఘంటా పచాస్ మినిటో...

తర్వాత ఎనౌన్స్‌మెంట్ ఇంగ్లీషులో

"వెల్‌కం ఎబోర్డ్. ది ఫ్లయిట్ టైం టు బాంబే ఈజ్..."

తర్వాత గాలి వత్తిడి తగ్గిపోయినప్పుడు ఏం చెయ్యాలో చూపిస్తున్నారు.

"ఎకార్డింగ్ టు ఇంటర్నేషనల్ రెగ్యులేషన్స్ చెక్ ది కేబిన్ ప్రెషర్..."

ఎవరూ ఆ ప్రకటనలు పట్టించుకోవడం లేదు. చాక్‌లెట్లు, విమాన శబ్దం వినపడకుండా వుండేందుకు దూది తీసుకోవడంలో నిమగ్నమయి వున్నారు.

"నో స్మోకింగ్ సైన్, ఫేసన్ సీట్ బెల్టు" సైన్లు ప్రతీ సీటుపైన వున్న పేనల్‌లో వెలిగాయి.

తలుపులు మూసేసారు.

ఆయిల్ టాంకర్లు, నిచ్చెనలు దూరంగా తప్పుకున్నాయి.

నేను చెక్ లిస్టు చదువుతున్నాను.

"ఫ్యూయల్... ... చెక్డ్.

"ఎమర్జన్సీ లైట్స్... ఆర్మ్డ్

"నో స్మోకింగ్ అండ్ ఫాసన్... ఆటో సేవ్ బెల్ట్స్

"ఏర్ కండిషనింగ్ ప్యాక్... ఆన్

"ఏంటీ కొల్లిషన్ లైట్స్... ఆన్..."

ఇంజన్లు స్టార్ట్ అయ్యాయి.

కందిరీగల రొదలా మొదలయింది ఇంజన్ల శబ్దం.

మార్కింగ్స్ చూసుకుంటూ రన్‌వే మీద వచ్చింది మా సరికొత్త విమానం.

థ్రాటిల్ ఫుల్ చేసాడు "విక్కీ"

రన్ వే మీద మా ప్రయాణం మొదలయింది. వైట్ మార్కింగ్స్ చక చకా వెనక్కు కదులుతున్నాయి. ఫ్లాప్స్ టేకాఫ్ పొజిషన్లో వున్నాయి.

మూడింట రెండింతలు రన్‌వేమీద ప్రయాణం చేసిన విమానం ఒక్క ఉదుటున గాలిలో లేచింది.

"బ్లడీ, బర్డ్..." విక్కీ గొణుక్కున్నాడు.

విక్కీ ఎందుకు అలా అన్నాడో అర్థం కాలేదు.

నా అనుమానం గ్రహించి అన్నాడేమో!

"దిసీస్ టూ స్టీప్ ఎ క్లయింబ్" చాలా తొందరగా గాలిలోకి లేస్తోంది. నేను సిద్ధంగా లేను.

నాకు దీనిలో ఆ "బ్లడీ బర్డ్" అని తిట్టాల్సిన అవసరం కనబడలేదు.

రెండు నిమిషాల తర్వాత లెవల్‌కు తీసుకువచ్చాడు విమానాన్ని.

"సీట్ బెల్ట్, నో స్మోకింగ్ సైన్లు ఆరిపోయాయి.

"క్లిక్" "క్లిక్"మని సీట్ బెల్ట్‌లు తీసేసారు పాసింజర్లు.

మరో అనౌన్స్‌మెంటు.

"సీట్ బెల్టు సైన్స్ తీసేసినా, అవి వుంచుకుంటేనే మంచిదని"

క్రింద ఇళ్ళు, ఫేక్టరీలు, బొమ్మల్లా దాటిపోతున్నాయి కనీ కనపడకుండా.

కొంత పైకి వెళ్ళింది విమానం. పొగమంచులా క్రింద దట్టంగా అలుముకున్న

మేఘాలు.

వెదర్ రిపోర్టు చూసాను.

"వార్నెస్టర్ తుఫాను హెచ్చరిక!"

వాతావరణ సూచన చూడకుండా విమానం బయలుదేరకూడదు. కమాండర్ విక్రమ్ ఈ హెచ్చరిక చూసాడా?

"ఆవ్ వర్డ్ వెదర్ ఈజ్ బేడ్" అన్నాను.

"వాతావరణం ఎప్పుడూ క్లియర్‌గా వుండదు. అలా అని ఫ్లయిట్ కేన్సిల్ చేస్తూ వుంటే తొంభైశాతం ఫ్లయిట్లు టేకాఫ్ కావు" నిర్లక్ష్యంగా అన్నాడు విక్కీ.

ప్రకృతి జరిపే యుద్ధంలో మానవుడు ఎపుడూ బలహీనుడే! ఏ మాత్రం జాగ్రత్త లేకపోయినా మనిషి ప్రాణం తీస్తుంది ప్రకృతి. బలి కోరుతుంది. చిన్న తప్పుచేసినా క్షమించదు.

తుఫాన్లు, హరికేన్స్, బ్యాడ్ వెదర్, ఇవంటే మా వృత్తిలో వున్న వాళ్ళకు దుస్వప్నాలే!

ఎవరూ వూహించని రీతిలో వాతావరణం మారిపోతూ వుంటుంది.

"విండ్ హియరింగ్"తో విమానం వెళ్ళవలసిన దారినుంచి మారిపోతుంది.

ముఖ్యంగా విమానం దిగేటప్పుడు ఈ "విండ్ హియరింగ్" వల్ల ప్రమాదాలు జరుగుతాయి. "కేట్స్" అంటే 'క్లియర్ ఎయిర్ టర్బు లైన్స్' అంటే వాతావరణం పైకి నిర్మలంగా కనపడినా విమానాన్ని కుదిపేసే లక్షణంతో అది చాలా డేంజరస్!

ఒకే ఒక్కరోజులో మామూలు 'హరికేన్' అని గాలివాన నాలుగువందల హైడ్రోజన్ బాంబుల శక్తికి సమానమైన శక్తిని విడుదల చేస్తుంది.

ఎయిర్‌హోస్టెస్ నీలిక ఒక ట్రేలో బిస్కట్లు, టీ తీసుకువచ్చింది.

"సర్! వెదర్ ఎలా వుంది రూట్‌లో...

టీ సిప్ చేస్తూ అన్నాడు విక్రమ్ "బేడ్. వెరీ బేడ్". ఇవాళ అందరూ వెదర్ గురించి



వ్రరీ అవుతున్నారే.

మాతో ముభావంగా వుండే విక్రమ్ వదనం నీలికలాటి అందమైన అమ్మాయిల ను చూడగానే పున్నమిరేయి కలువలా వికసిస్తుంది. వాతావరణంలో వచ్చే హఠాత్ పరిణామంలాగే, కాలమేఘాలతో నిండిన ఆకాశంలో నిర్మలంగా సూర్యుడు ప్రకాశిం చినట్టు మారిపోతుంది.

విక్రమ్‌లాంటి విలాస పురుషుడికి చిన్న సంజ్ఞకే వళ్ళో ఒరిగే అమ్మాయిలకు కొదవ లేదు. అందం టీవి వున్న విక్కీ డబ్బు వెదజల్లగలడు. సాధారణంగా అటువంటివా రి గృహస్థ జీవితం సరిగా వుండదు.

బొంబాయిలో స్థిర నివాసం వున్నా విక్రమ్ ఢిల్లీ నైట్ హోల్ట్ వేయించుకుంటా డు. పంకజం తంగప్పన్, పరిణీత రావ్, లూసీ అమరనాథ్, ఇకా మిమా, ఇలా ఎందరో! విక్రమ్ కోసం ఎదురు చూస్తుం టారు!

"మనం బహుశా ఢిల్లీ వెళ్ళమేమో!" విక్రమ్ మెల్లిగా అన్నాడు నీలికతో.

మదించిన ఏనుగులలాటి మేఘమాలిక లు కిటికీలోనుంచి దూరంగా కనిపిస్తున్నాయి

"ఎందుకు సార్? అలా అంటున్నారు—" నీలిక భయంగా అంది.

"ఎందుకంటే మిస్, మనం బొంబాయి వెళ్ళడమే డౌట్‌ఫుల్." విచిత్రంగా నవ్వు తూ అన్నాడు విక్రమ్.

బయట చీకటి దట్టంగా అలుముకుం టోంది.

విమానంలో చిన్న కదలిక మొదలయిం ది.

హఠాత్తుగా విక్రమ్ ముఖం చూసి వులిక్కి పడ్డాను.

మానసికానందం కోసం మరో మనిషి ప్రాణం తీసి తద్వార తృప్తిని పొందే 'సైకో' కనపడ్డాడు, అతనిలో.

అప్పుడు గుర్తుకు వచ్చింది విక్రమ్ కంట్రోల్ టవర్‌తో చేసిన సంభాషణ.

"మీరు టేకాఫ్ చేయకపోతేనే మంచిది" కంట్రోల్ టవర్ నుంచి విక్రమ్ స్నేహితుని వార్నింగ్.

"డోన్ట్‌వర్రీ! ఎలాగో మేనేజ్ చేస్తాను. వీలయితే డేటూర్ చేసి వెళ్తాను."

"దాదాపు మూట ఇరవై మైళ్ళు వ్యాపిం చింది తుఫాను."

"మూట ఇరవై మైళ్ళు డే టూర్ చేస్తా. ఫ్లయిట్ కేన్సిల్ చేయడం కష్టం—"

"ఏం బొంబాయిలో అందాల బొమ్మ ఎదురుచూస్తోందా?" నర్మగర్భంగా నవ్వు తూ అన్నాడు స్నేహితుడు.

హరికేన్స్ లేదా టైఫూన్స్ అనే తుఫాను లు పశ్చిమ పసిఫిక్ మహా సముద్రంలోనూ, హిందూ మహాసముద్రంలోనూ వేడి ప్రాం తాలలో పుడుతూ వుంటాయి. గాలి అల్పపీ డనం ఏర్పడి చుట్టుప్రక్కల వున్న గాలిని తనవైపు ఆకర్షించుకుంటుంది. భూ భ్రమ ణంవల్ల 'కొరియాలిస్' ప్రభావం ఏర్పడి 'యాంటీ—క్లాక్‌వైస్' దిశగా, ఈ అల్పపీడన ప్రాంతం చుట్టూ అమిత వేగంగా ఈ గాలులు తిరుగుతూ వుంటాయి.

రాట్నంలా తిరుగుతూ ఈ గాలులు, పిడుగులూ, వర్షంతో కూడి కొన్ని కిలోమీ టర్ల మందంతో గోడలా ఏర్పడుతుంది.

రాట్నంలా తిరిగే ఈ గాలి వేగం ఒక్కోసారి మూడు వందల కిలోమీటర్ల వేగం కూడా వుంటుంది.

భయంకరమైన అటువంటి తుఫానులో అడుగుపెడుతున్నట్టు విక్రమ్‌కు తెలుసా?

తెలిసి తెలిసీ ఎందుకు ఈ ప్రమాదంలోకి ప్రయాణం చేస్తున్నాడు?

అతని వుద్దేశం ఏమిటి??

దాదాపు మూట డెబ్భైఅయిదు ప్రాణాలు, కోట్ల రూపాయల విమానం, సంస్థ పరువు ప్రతిష్ఠలూ ఇవన్నీ విక్రమ్‌కు తృణప్రాయాలా?

బొంబాయి తొందరగా చేరుకోవాలని తపనా?

ఢిల్లీ ఎందుకు వెళ్ళలేనను కుంటున్నాడు

అక్కడ అతివలు కాకుండా ఇక్కడెవరైనా వున్నారా?

ఎందుకింత నిర్లక్ష్యం?

ఈ కారణాలు కాకుండా ఇంకా కారణాలేమయినా వున్నాయా?

హఠాత్తుగా విమానం విపరీతంగా కదలడం మొదలుపెట్టింది.

"నో స్మోకింగ్, ఫేసన్ సీట్ బెల్టు సైన్లు వెలిగాయి.

నీలిక కంగారుగా ఎనౌన్స్ చేసింది.

"యూ ఆర్ రిక్వెస్టెడ్ టు ఫాసన్ సీట్ బెల్ట్స్..."

మిట్ట మధ్యాహ్నం అర్ధరాత్రిలా మారింది.

ముప్తయ్ అయిదువేల అడుగుల ఎత్తున.

క్రింద ఏముందో కానరాని చీకటిలో.

అనంత సముద్రంలో పరమాణువులా మా విమానం వూగిసలాడుతోంది. వణికిపోతూ వుంది. ఇంజన్లు హోరు చేసుకుంటూ పనిచేస్తూనే వున్నాయి. కాక్‌పిట్లో అద్దంలో నుంచి చూశాను.

నా సర్వీసులో అటువంటి భయంకర దృశ్యాన్ని ఎప్పుడూ చూడలేదు.

అనంతమైన కారుచీకట్లో పర్వతాలలా అడ్డంగా నిలిచిన మేఘాలు తటిల్లని మెరిసే మెరుపులు భయంకరమైన అగ్ని గుండాల్లాటి మెరుపులు. చెవులు చిల్లులు పడేట్టు ఉరుములు కేబిన్‌లో వినపడ్తున్నాయి.

ఇంజన్ల శబ్దం, వినపడనంత శబ్దంతో ఉరుములు.



# థాంక్స్

"చూడు మిస్టర్ మా అమ్మాయిని నీకిచ్చి పెళ్ళి చేయడం ఈ జన్మలో కుదరదు" చెప్పాడు రమణారావు.

"చాలా థాంక్స్‌సార్. ఆ మాట నేను చెపితే మీ అమ్మాయి నమ్మడంలేదు. మీరే కాస్త చెప్పి చూడండి" అన్నాడు ఉత్సాహంగా ఆ రోమియో.

—పి.కృష్ణమూర్తి (హిందూపురం)

వెనక్కి తిరిగి కేబిన్‌లోకి చూసాము.

సముద్రంలో మునుగుతున్న పడవలో జనంలో కనిపించే భయం, ఆందోళన, టెన్షన్ కనిపిస్తున్నాయి. మౌనంగా దైవప్రార్థన చేస్తున్నారు కొందరు. కొందరు ఆడవాళ్లు బిగ్గరగా రోదిస్తున్నారు.

కిల్లర్ తుఫానులు ఎంత భయంకరమైనవంటే ఎనభై కిలోమీటర్లు వెడల్పున్న నీటి కెరటాన్ని ఎనిమిది మీటర్ల ఎత్తుకు ఎగదోయగలవు.

డెభైవ సంవత్సరంలో అయిదు లక్షలమందిని పొట్టన పెట్టుకున్న బంగ్లాదేశ్ తుఫాను, దివిసీమలో వేలమందిని చంపి, కోట్ల ఆస్తిని నష్టపరచిన తుఫాను, ఈ 'కిల్లర్ తుఫాన్' కేటగిరీలోవే.

పూర్తిస్థాయిలో ఇంజన్లు హోరుచేస్తూ పనిచేస్తున్నాయి. ఆ ఝుంఝూమారుతంలో ఎండుటాకులా కొట్టుకుపోతూ వుంది మా విమానం.

విక్రం ముఖం చూసాను. భయంకరమైన తుపాను కన్నా భయంకరంగా వుంది ఆ ముఖం. కేబిన్ తలుపులు టక టకా కొట్టుకుంటున్నాయి. జనం చేసే హాహాకారాలతో దద్దరిల్లిపోతూవుంది కేబిన్ అంతా.

వెనక్కు తిరిగి రోదించే ఆ జనాన్ని చూస్తున్నాడు. అయితే తన ప్రొఫెషనల్ స్కిల్ అంతా వుపయోగించి విమానాన్ని లెవల్‌గా వుంచడానికి ప్రయత్నిస్తున్నాడు. ఏమిటీ ద్వంద ప్రవృత్తి?

విక్రమ్ ఇలా చెయ్యడంలో ఆంతర్యం ఏమిటో తెలియలేదు.

హఠాత్తుగా విమానం మూడువేల కిలోమీటర్లకు దిగిపోయింది. కాదు పడిపోయింది.

విపరీతమైన వేగంతో విమానం మొత్తం కదిలిపోయింది. శక్తివంతమైన తుఫాను గాలి మమ్మల్ని కుదిపేసింది. సాధారణంగా విమానాలు ఎక్కువ తీవ్రతవున్న 'టర్బులెన్సు'ను తట్టుకునేలా యుద్ధ నౌకలా తయారు చేస్తారు.

కాని ఇటువంటి భయంకరమైన తుపానులను తట్టుకునే శక్తి ఈ విమానానికుందా?

మృత్యువు కోరలలాటి ఈ తుఫాను నుంచి ప్రాణాలతో బయటపడగలమా.

పిడుగుల వర్షం మా విమానాన్ని తాకాయి. అత్యంత వినాశకారి అయిన ఆ విద్యుద్ఘాతాలు విమానాన్ని ధ్వంసం చెయ్యడం ఎంతసేపు!

కొన్ని భయంకర నిమిషాల తర్వాత—

మహాశక్తి ఏదో మమ్మల్ని ఎత్తి కుదిపేసింది.

తర్వాత అంతా ప్రశాంతత!

'తుఫాను కన్ను' "ఐ వాల్" లోపల ప్రవేశించాం. అక్కడ ప్రశాంతంగా వుంటుంది. ఇదొక ప్రకృతి చిత్రం.

తుఫాన్లకు కారణమైన అల్పపీడన ప్రాంతం గాలి శరవేగంతో తనవైపు లాక్కుంటుంది. ఆ వేగం ఎంత ఎక్కువంటే గాలి గిరున తిరుగుతూ తిరగలి రాయి ఇరుసు చుట్టూ తిరిగినట్టు తిరుగుతుంది. ఆ "ఐ"లో విచిత్ర ప్రశాంతత.

విక్రమ్ విమానపు ఎడమ రెక్కని హఠాత్తుగా గాలి దిశగా మార్చాడు. దానివల్ల గాలికెదురుగా ఎగురుతూ తుపాను కేంద్రం

వైపు పయనించింది విమానం.

గబుక్కున నాకు ఒక విషయం గుర్తుకొచ్చింది. ఆ సమయంలో విమానం రెండుగా చీలి ముక్కలై పోవచ్చు. విక్రమ్ "సూయిసైడ్ మిషన్" మీద వున్నాడా?

రికార్డు ప్లేయర్‌లో రికార్డు తిరిగేటప్పుడు దానిపైన ఒక నాణాన్ని విసిరితే ఏమవుతుంది? నాణెం ఎగిరి దూరంగా పడొచ్చు. నాణెపు వేగం రికార్డు వేగంకన్నా తక్కువైతే దానితోపాటే నాణెం తిరగొచ్చు.

ఏం జరిగిందో తెలియదు.

ఫ్లయిట్ డెక్‌లోని పరికరాలన్నీ ఇష్టం వచ్చినట్టు ఇటూ అటూ పడ్డాయి. రడ్డర్ (చుక్కాని) కంట్రోలు తప్పిపోయింది. మిక్సీలో వేసిన పెరుగులా అది చిలకబడుతుంటే కలిగే భావన నాకు కలిగింది. బహుశా సీట్లలో వాలిపోయి ప్రాణంమీద ఆశలు వదులుకున్న పాసింజర్లకు కూడా అలా అనిపించి వుండవచ్చు.

నిస్పృహతో ఏం జరిగినా పట్టించుకునే స్థితిలో లేరా? విండ్ షీల్డ్‌ను బద్దలు చేస్తూ భయంకరమైన వాన. ఎనభై కిలోమీటర్ల వెడల్పుతో, ఎనిమిది మీటర్ల ఎత్తుతో వున్న జలపర్వతం మమ్మల్ని ఢీకొట్టింది.

ఆ చీకటిలో—

ఆ వానలో—

దూరంగా ఒక దృశ్యం.

అది చూడగానే నాకు వెన్ను జలదరించింది.

పిడుగుపడి దాని గర్జన పలుమార్లు ప్రతిధ్వనించింది ఆకాశంలో.

రాక్షసి నోరు తెరచి ప్రళయాగ్ని వూదినట్టు.

విద్యుత్ ఘటన.

దానినే "సెయింట్ ఎల్మోస్ ఫైర్" అంటారు.

ఆ నిశీధిలో, ఆ వానలో— ఆ అగ్ని విమానాన్ని ఒక సెకనులో పేల్చేయగలదు. ఆ అగ్ని ఇంజనులో వున్న ఇంధనాన్ని చేరితే! నా కనుగుడ్లు బయటకు పొడుచుకు వచ్చాయి.

నా చేతులు వణుకుతున్నాయి.

నా అరచేతులు పసుపుపచ్చగా మారాయి




## పాపం... నీలీ

అమెరికాలోని ఫ్లోరిడాకు చెందిన 32 సంవత్సరాల సిండీమెక్‌నీలీ అనే వనితకు తన భర్త వీపుమీద ఎక్కి ఉప్పు ఆట ఆడదామనే కోరిక కల్గింది! ఆ సమయంలో 18వ అంతస్థులోని కారిడార్‌లో ఉన్నామనే విషయాన్ని పట్టించుకోకుండా భార్య ముచ్చట తీరుద్దామనుకొన్నాడా భర్త. వెంటనే నీలి ఓ కుర్చీ తీసికొని వచ్చిదానిమీద నుంచి భర్తవీపు మీదకు ఎక్కబోయింది.

పాపం... నీలీ! కుర్చీ స్లిప్ అయి 18వ అంతస్తుమీదనుంచి కిందపడిపోయి వెంటనే మరణించింది!

—జూపిటర్

పసుపుపచ్చని చేతులు!

రక్తం లేని శరీరం!!

యాహ్ః ఐ డైయింగ్!!!

ఎటు పోతున్నాం? ఏమవుతోంది?

చెవులు చిల్లులు పడేటట్టు ఒక భయంకర విస్ఫోటనం.

వడగళ్లతో నిండిన భారీ వర్షం!

విమానపు పైభాగాన్ని ఛిన్నాభిన్నం చేసేటట్టు వుంది. ఇప్పుడేం జరుగుతుంది?

సెయింట్ ఎల్మోడ్ అగ్నికీల మమ్మల్ని మసి చేస్తుందా? ఇంజన్లు పెటల్లని పేలిపోతాయా?

ఉక్కు గుళ్ళలాటి వడగళ్ళకు విమానం ముక్కలవుతుందా?

అప్పుడు నేను, నాతోపాటు వున్న మాట డెబ్బయ్ అయిదుమంది ఏమవుతారు

వందల మైళ్ళు వ్యాపించిన ఈ తుఫానులో మా శరీరాలు ఎక్కడికి కొట్టుకుపోతాయి?

అసలు ఆకారాలు వుంటాయా?

కొన్ని సెకన్ల తర్వాత!

నా చెవిలో!

ఎవరో భారంగా వూపిరి పీలుస్తున్నారు.

విక్రమ్!

"తుఫానులో వెళితే ఎలా వుంటుందోనని నీకు చూపిద్దామని."

పాతాళంలో వున్న మనిషికి ఎక్కడో పైన అరిచిన అరుపు వినబడినట్టు.

మెల్లిగా!

కళ్ళు తిప్పి చూసాను.

విక్రమ్ కంట్రోల్ దగ్గర కదలకుండా వున్నాడు.

నాకు తెలియకుండా నేనూ, నా పని చేస్తున్నాను.

అదే నా వృత్తి నాకు నేర్పింది!

వూపిరి వున్నంతవరకు, నా స్పృహ వున్నంతవరకు—

నా ప్రమేయం లేకుండా నా పని తనే చేస్తుంది—

శరీరం! ప్రొఫెషనల్ ట్రెయినింగ్!

స్పీడోమీటర్ చూసాను. 225 కిలోమీటర్ల వేగంతో ప్రయాణం చేస్తున్నాం. ఇంజన్ల హోరు ఇప్పుడు స్పష్టమవుతోంది.

ఆల్టిమీటరు రీడింగు పన్నెండువేల తొమ్మిది వందల అడుగులు చూపిస్తోంది.

క్రింద అంత ఎత్తున పర్వతాలే లేవు!

తేలిగ్గా వూపిరి పీల్చుకున్నాను.

ఈ తుఫాను విమానాన్ని మూడువేల అడుగుల క్రిందకు నెట్టేస్తే? క్రిందవున్న వింధ్య పర్వతాలు! మైగాడ్!

బారోమెట్రిక్ ప్రెషర్ 980 మిల్లీబార్స్.

గాలి వేగం అరవై కిలోమీటర్లు.

టైము చూసాను.

నలభై అయిదు నిమిషాల నరక యాతన!

మేఘాలు పల్చబడ్డాయి.

విమానం కేబిన్లో చాలామంది స్పృహ తప్పిపడివున్నారు.

ఎయిర్హోస్టెస్ తిలోత్తమ ఠాకూర్ క్రింద పడివుంది. నొసటిపై గాయమయి రక్తం కారుతోంది. నీలిక అయోమయంగా చూస్తూ వుంది. మిగిలిన ఇద్దరూ కొత్తగా చేరారు. వాళ్ళ ముఖాల్లో నెత్తురు చుక్కలేదు.

విమానంలో కుదుపు తగ్గింది.

మా చేతుల్లో కంట్రోల్సు బాగా పనిచేస్తున్నాయి.

ఇంజన్ల హోరు ఇప్పుడు నాకు సంగీతంలా వినిపిస్తూ వుంది.

నేను లేచి, కేబిన్‌లోకి వెళ్ళాను.

తిలోత్తమ గాయాన్ని తుడిచాను. ఆమె ముఖంమీద నీళ్ళు చల్లాను.

చెల్లా చెదురుగా పడివున్నాయి కాఫీ, టీ కప్పులు, చాక్‌లెట్లు, దూది ప్యాకెట్లు.

తివాసీ మీదంతా నీరు, టీ, కాఫీ డికాక్షను.

కొందరు ప్రయాణీకులు ఆశతో కళ్ళు తెరిచారు.

స్పృహతప్పిన కొంతమందికి స్పృహ తెప్పించే ప్రయత్నం చేస్తున్నారు మిగిలిన వాళ్ళు.

విక్రమ్ కంట్రోల్స్ దగ్గరే వున్నాడు.

మరో అరగంట ప్రయాణం అయిన తర్వాత—

పడమర దిక్కున లోక బాంధవుడు సూర్యుడు నవ్వుతూ స్వాగతం పలికాడు.

వైర్‌లెస్ కాంటాక్ట్ ఏర్పడింది బొంబాయి కంట్రోల్ టవర్‌తో.

నెమ్మదిగా విమానం క్రిందికి దిగింది.

రన్‌వే మీద పరుగెత్తింది.

చివరన ఆగింది.

టాక్సీయింగు అయిన తర్వాత చోక్స్ పెట్టిన తర్వాత స్టెప్‌లేడర్ వచ్చిన తర్వాత నేను విక్రమ్‌ను అడిగాను.

ఇంత భయంకరమైన వాతావరణంలో రాకుండా వుండాల్సింది కదా? వాటే రిస్క్

విక్రమ్ సమాధానం చెప్పలేదు.

గ్రౌండ్ స్టాఫ్ ఒక అంబులెన్సు, స్ట్రెచర్స్ ఏర్పాటు చేసారు. వైర్‌లెస్‌లో ముందే చెప్పాను వాళ్ళకు.

అందరూ దిగిపోయిన తర్వాత విమానాన్ని పరీక్షించాను.

రెక్కలు అక్కడక్కడా దెబ్బతిన్నాయి.



విమానం ఉపరితలం పొక్కులు లేచివున్నాయి. బహుశా పిడుగుపాటుకు వుండవచ్చు.

ఒక అద్దం వడగళ్ళ వానకు కాబోలు పగులు చూపింది.

"పైలెట్ డిఫెక్టు రిపోర్టు"లో అవన్నీ రాసాను.

ఇంటికి వెళ్ళిన మర్నాటికి కాని మళ్ళీ మనిషిని కాలేకపోయాను.

విక్రమ్ తెలిసి ఎందుకు ఈ సాహసం చేసాడు?

బొంబాయిలో ప్రియురాలిని ఈరోజే కలుసుకోవాలనా?

ఇదో సాహసంగా భావించాడా?

నాలుగురోజుల తర్వాత నాకు వింత విషయం తెలిసింది.

క్రొత్త విమానం తయారుచేసిన కంపెనీకి పోటీదారు కంపెనీ, విక్రమ్‌ను ఇలాటి దుస్సాహసానికి పురికొల్పిందని—

ఇది చెప్పింది మా మరో కొలీగ్!

ఇది నమ్మాలా? వద్దా?

విక్రమ్ తన ప్రాణాలనే త్యాగం చేస్తాడా మరో కంపెనీ గురించి.

ఆ పోటీ కంపెనీ ఆఫర్ చేసే ఆ బహుమానం తన ప్రాణం కన్నా ఎక్కువా?

తనతోపాటు ఇంతమంది ప్రాణాలు 'రిస్క్'లో పెట్టిన విక్రమ్ మనస్తత్వం ఏమిటి?

పైలెట్ శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా వుండాలి!

నిర్లక్ష్యం, మితిమీరిన ఆత్మవిశ్వాసం వుండకూడదు. రిస్క్ తీసుకోకూడదు. ఆత్మ సంయమనం, క్రమశిక్షణా వుండాలి. ఇవన్నీ లేని మనిషి ప్రకృతి అనే అగ్నిముందు ఒక కీటకమే!

విక్రమ్‌కు ఆత్మ సంయమనం, క్రమశిక్షణ లేవా?

పరాయి దేశంలో కంపెనీ కోసం తన మాతృ సంస్థకు ద్రోహం చేసే మనిషి విక్రమ్! ఆయుధం లేని హంతకుడు విక్రమ్. అవును, కాదని సమాధానాలు దొరకలేదు నాకు.

అద్దాల మేడలాటి ఈ శరీరం చిన్న తప్పు చేసినా ఇక మిగిలేది? పైగా ప్రకృతితో చెలగాటం.

మరోసారి హంతక తుఫాను పాలపడాలని దరిదాపులకు వెళ్ళకూడదని ఆరోజే నిర్ణయించుకున్నాము.

ఆయుధం లేని హంతకులకు విక్రమ్ లాటి వాళ్ళతో జాగ్రత్తగా వుండాలనుకున్నాము. *

